# చిలకలు వాలిన చెట్టు

పి.పద్మజవాణి

అలవాటయిన చేతులు లాఘవంగా గడియ తీశాయ్.

రాత్రంతా రాలిన మంచుకి బిగుసుకుపోయిన పాత గేటు కిర్రుమంటూ రాగం తీసింది. షెడ్‌లో కునికిపాట్లు పడుతున్న ముసలి కుక్క చటుక్కున కళ్లు విప్పి మొరగబోయి దగ్గరికి వచ్చిన రాజును గుర్తుపట్టి తోకాడిస్తూ అతని వెంటే నడవడం మొదలుపెట్టింది.



"ఏఓ రాణీ ఏడే మీ ఆయన?" సరదాగా కుక్కతో అంటూ ముందుకు సాగాడు.

బిల్డింగ్ వెనకవైపు పోర్టికోలో నులకమంచం మీద అడ్డదిడ్డంగా పడుకుని గురకపెడుతున్నాడు ప్రేమానందం. అతనా బిల్డింగు కాపలాదారు. అచ్చం దారువిగ్రహం లాగా వుంటాడు కూడా.

"ఒరే బాయ్యా ప్రేమానందం లేరా..ఆరు సైరనేసి

గంటయింది లెగహే..." వీపుమీద చరిచాడు రాజు.

"అందరూ వచ్చేస్తా్రా బాయ్యా..లే...లెగూ.."

"వుం్రడా రాజా లేపకారే..రే్రతి నిద్దర్లేదు. ఎల్లి మీ అప్పకాడ కాసిని కాపీనీల్లు తాగ్గాని....నా జోలికి రాకారే.." అంటూనే మళ్లీ ని్రదలోకి జారిపోయాడు ్రపేమానందం.

ఎకరం ఖాళీ స్థలంలో తయారవుతోంది స్టేడియం భవనం. ఇంకా నిర్మాణంలో చివరి మెరుగులు దిద్దు కుంటూనేవుంది. ముందువైపు నించి మొదలై చుట్టూ గ్లాస్ కిటికీలు గోడలో చాలా భాగం ఆ్రకమించు కున్నాయి. అందమైన ఆకారంలో కొస్త ముందుకు ఒంగి వినయంగా అతిథుల్ని ఆహ్వానిస్తున్నట్టుగా వంపు తిరిగిన పోర్టికో..ఎయిర్ ఇండియా వారి మహారాజాని గుర్తుకు తెస్తోంది.

"పంతులుగారింకా రాలేదేటియాల..." ఎవరో స్వగతంలా అన్నారు.

"వత్తార్లే...ఎంత టైం అయిందని..." చుట్ట తీసి తాపీగా అరచేతుల్లో రాసి నెప్పచేసుకుని ముట్టించుకో సాగాడు ముసలి గవరయ్య.

"సాల్లే..పంతులు గారొచ్చేత్తే ఈ అదుట్టానికీ నోసుకోం.. మారాజు పిట్టల్ని నీల్లు తాగనీడు.." చిన్న గాడు గొణుక్కుంటూ తలపాగా గుడ్డకి గోనె ముక్క దట్టించి చుట్టుకుని గమేళాలు వగైరా బయటికి లాగడా నికి స్టోర్ రూం తాళాలు పట్టుకెళ్లాడు.

ఇంకా వెలుగులో వేడి పుంజుకోలేదు. చలిగా తేమగా వుంది వాతావరణం. రెండు మైళ్ల దూరంలో వున్న సము్రదం మీంచి రొజ్జగాలి శరీరంలో చలిముళ్లు దిగే స్తోంది.

"వుహుః.హుః" అంటూనే పనిలోకి జొరబడ సాగారు కూలీలు.

"చలి బాబోయ్...చలి...తాతా ఛంపేత్తంది చలీ.."

్రపేమానందం కసిరి పొమ్మన్నాక వాళ్ల గుడిసెలో దూరి సత్యవతిని కాకాపట్టి గ్లాసెడు వేడి టీ గొంతులో పోసుకుని వచ్చిన రాజు చలిపాట పాడుతూ ముసలి గవరయ్య చుట్టూ తిరుగుతూ డాన్స్ చేస్తోంటే... "అవునొరే...మనవడా..నాకు కాదు చలి... నీకే మరి..." వాళ్ళ వేళాకోళాలింకా పూర్తి కానే లేదు.



మత్స్యకన్య

చి్రతకారుడు : అంట్యాకుల రాజేశ్వరరావు, విశాఖ

"ఏవ్రరోయ్.. ఎక్కడ చచ్చారు. బారెడు పొద్దు నెత్తికెక్కింది. పన్లోకి ఒక్క వెధవా సద్దుకోలేదు. నా పిండాకూడు మిమ్మల్ని నమ్ముని ఎక్కడుందీ. కాస్త పందు దొరికితేచాలు తోక ఝూడిస్తారు.."

"నామ్మో పంతులుగారు" మెట్లవైపు పరిగెత్తి రెండంగల్లో ఎక్కేసి సిద్ధంగా నిలబడినట్టుగా వున్న గెడంచి పైకి ఎగబాకి

"హరే సిన్ని తాపీలు తెచ్చావా.. తొరగా రారా" అరిచాడు రాజు నవ్వుకుంటూ.

్రకిందనించి ఇంకా పంతులుగారి తిట్లు విన్పిస్తూనే వున్నాయ్.

చూస్తోండగానే యెండ కరకరమని పైకొచ్చింది.

పని మధ్యలో జట్టుక్కీ టీలూ, ్రబెడ్డూ వగైరా తేవ డానికి అరమైలు దూరామున్న సెంటర్ కి వెళ్లిన ముత్తమ్మ వెంట టీ కెటిల్ సత్తుది పట్టుకుని నయ్యా రంగా నదుచుకుంటూ వస్తోన్న పదహారేళ్ల పడుచుపిల్లని అలాగే చూస్తూ నిలబడిపోయాడు తాపీ మే్రస్త్రీ రాఘవ.

రా్రతి తను చూసిన సినిమా కథ చెప్తున్నాడు మల్లేశు రాఘవకి. పార్టిషన్ వాల్ కి అవతలివైపు ప్లాస్టింగ్ కోసం గమేళాలో తడి మాల్ గోడకి ఆరేస్తూ చెప్పకు పోతూ..రాఘవ "వూ...ఆ లు" విన్పించక అనుమానం వచ్చి తొంగిచూశాడు. తాపీ విసురుతున్న చెయ్యి గాల్లోనే ఆగిపోయి మాల్ నేల మీదికి పడిపోతోంది. రాఘవ నోరు కళ్లతోపాటుగా తెరుచుకుపోయింది.

"రేయ్..రాగ్వా...ఏటదీ..."

"ఆ!ఇ్రటూరా మల్లూ! చూడు...ముత్తత్త టిపినీతో పాటు పసందైన గుంటని ఎంటేసుకొత్తంది. బేగిరా.."

"శ్శా"..అపనమ్మకం ధ్వనించేలా అంటూ రాఘవ పక్కన నిలబడిన మల్లేశుకి మతే పోయింది.

"నిజ్జవేరోయ్.. ఆ యమ్మామెవరో ఏటో అత్త నదుగుదారి రానీ..."

మల్లేశు మాటలు పూర్తిచెయ్యలేదు. అప్పటికే తాపీ కిందపడేసి చేతులు శు్రభంగా దులిపేసుకుని తల మీంచి పైగుడ్డ చెక్కుకుంటూ ్రకింద కురికేశాడు రాఘవ. వెనక జేబులోంచి దువ్వెన లాగి చకచకా జుట్టు దువ్వే సుకున్నాడు. మల్లేశు కళ్లప్పగించి చూస్తూ వుండగానే రెండే అంగల్లో గళ్ల చొక్కా తొడుక్కుంటూనే రెండేసి మెట్లు గెంతేసి మాయం అయ్యాడు.

"ఒరే...బామ్మర్దీ నీ యవ్వా..." పైనించి మల్లేశు తెరలు తెరలుగా నవ్వుతూనే వున్నాడు. "నీ కంగారు దొంగల్ దోలా..అత్త ఒస్తది లేరా పైకి.."

ఆ మాటలు వింటానికి రాఘవేడీ.. అప్పటికే ఈ వార్త దావానలంలా వ్యాపించి కూలీలందరూ మూగి పోయారు.

కుతూహలం ఆపుకోలేక తనూ వెళ్లాడు మల్లేశు.





సైబాల్

పుండ్లు,చిడ,రణగడ్డలు,కాల్పులు,
గజ్జి,తామర,పరుపులు,
మొ॥వాటికిఅమోఘముగాపనిచేయును.



Mfrs: THE SOUTH INDIAN MFG Co,MADURAI.
Stockists: SEETHARAMA GENRAL STORES(AGENCIES)VIJAYAWADA.
Shree

గుంపు మధ్యలో పంతులుగారూ, రాజా, కొత్త పిల్లా, ముత్తమ్మా వున్నారు.

ముత్తమ్మ చెప్తోన్న ఆ పిల్ల జాలి కథని చాలా సాను భూతితో వింటున్నారు — ముఖ్యంగా మగ కూలీలు.

ముత్తమ్మకి దూరపుచుట్టం ఆ పిల్ల. నెల క్రితం తండ్రి పోయాడు.

ఇంకా పంతులుగారితో చెప్పి ఆ వూరెళ్లి వాళ్లని పరామర్శించి రావాలని అనుకుని కూడా చేతిలో సమ యానికి డబ్బు సర్దుబాటుకాక ఆగిపోయింది ముత్తమ్మ. ఇంతలో ఉరమని పిడుగులాగా ఆ పిల్ల తల్లికి పొలంలో పాము కాటేసి చచ్చిపోయిందట. ఆ వార్త ఇంకా ముత్తమ్మ చెవుల్ని చేరనే లేదు. ఒక్కగానొక్క అన్న పెళ్లాం మాట విని తనని తల్లి పోయిన మూడో రోజే గొడ్డును బాదినట్టు బాది కొట్టడంతో ఈ పిల్ల మనసు విరిగిపోయిందట. దూరపు బంధువైనా ఆత్మీయంగా వుంటుందని ఏదో ఒక లాగా ముత్తమ్మ అండన బ్రతక వచ్చని వున్న పళాన్న వచ్చేసిందట. అన్నకి ఆచూకీ తెలీ కూడదని ఎవ్వరికీ చెప్పలేదట.

టీల కోసం బస్టాండుకు వెళ్లిన ముత్తమ్మకి ఈ పిల్ల బస్సు దిగుతూ కన్పించింది. టిఫిన్ పెట్టించి కూడా తీసుకొచ్చింది.

ఈ కథంతా ముత్తమ్మ చెప్తున్నంత సేపు ఆ పిల్ల ఓణీ చెంగు మొహానికి అడ్డంగా పెట్టుకుని తలొంచుకు నిలబడింది. ఏడుస్తోందని రాఘవ ప్రాణం రెపరెప లాడిపోయింది. జాలిగా అన్నాడు.


"పాపం.. చిన్నపిల్లని కొట్టేశాట్ట..సేతులెలాగొ చ్చాయో సన్నాసెదవకి. అందులోనా తల్లిపోయిన మూడో రోజే బాదాడంటే ఇంకేం సూత్తాడాడు.."

"పంతులుగోరూ..మీరే సాయం జెయ్యాల. ఏదో పని సేసుకుంటూ నాకాడే వుంటదింక." ముత్తమ్మ ప్రాధేయంగా అడిగేసరికి

"అలాగేలేవే! నువ్వంతగా చెప్పాలా.. కానీయ్ పాపం ఏమే పిల్లా వుంటావే.."

ఆ పిల్ల జవాబీయకపోటంతో కాస్త నిరుత్సాహం చెంది కొస మెరుపులాగా రాజా నయిపు తిరిగి విష్టా రంగా అన్నారు పంతులుగారు.

"ఒరే రాజా, మళ్లీ నీకు చెప్పలేదనేవు. ముత్తమ్మా! నువ్వు రాజాకు కూడా చెప్పవే. హై కమాండ్ వాడి చేతుల్లోనే వుంది.."



## ఎన్.సి.సి. రజత పతక విజేత ముక్కామల పల్లవి

ఈ ఏడాది ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో ఆంధ్రప్రదేశ్ ఎన్.సి.సి. బెటాలియన్ తరపున పాల్గొన్న విజయవాడ మేరిస్ స్టెల్లా కళాశాల బి.ఎ. విద్యార్థిని కుమారి ముక్కామల పల్లవి జాతీయ స్థాయి షిప్ మోడెలింగ్‌లో రజత పతకాన్ని పొందింది. పతకంతోపాటు యూత్ ఎక్స్ఛేంజ్ పథకం క్రింద విదేశ పర్యటన చేయడానికి అర్హతను పల్లవి సాధించింది.




"వాడేంవుంది సారూ! నా మీదెయ్యకండి. అయ్యగారికి నేను చెప్తాను లెండి" అంటూనే నడిచాడు రాజా.

"అత్తా..టీ పొయ్యవే. నీ ముఖం సంతకెళ్లా.. ఈ పాటికి టీ వప్పుగా పల్లారి పోయుంటది. ప్చ్.. అప్పు మొచ్చు వీలాగే వుందీ టీ..." రాఘవ టీ రెండు గుటకలేసి అన్న మాటలో ద్వంద్వార్థం అందరికీ నవ్వు తెప్పించింది.

"ప్చ్...సచ్చివోడా ఎదవ పరాసికాలు. ఇంకేటుందీ వా దగ్గరా...కాదు రమ్మంటోంది మూల" చేతులు భారజాపి అని కలకలా నవ్వుకుంటూ వెళ్లింది ముత్తమ్మ.

అలా పరాచికాలు ఆడుకోకపోతే పని చెయ్యలేరు వాళ్లు.


కొత్త పిల్ల క్రింది అంతస్తులో వాటరింగ్ చేస్తోందని నవ్వు అందింది రాఘవకి.

"మధ్దెవ్వం కింద ఏదో ప్లాస్టరింగు వుండిపోయింది కదా. ఆ పని సూడవేట్రా రాజా.."

"అక్కర్లా.. ముందిది కానీయ్..." అనేశాడు రాఘవ ఎందుకంటున్నాడో అర్థమయి.

"ఇంతున్నాడో లేదో గానీ, పెద్ద మేస్త్రీల మీద పెత్తనం. బాగా కంట్రాక్టరిచ్చిన అలుసు" రాఘవ గొణుక్కో సాగాడు ఏం చేయలేక

మధ్యలో ఏదో గుర్తొచ్చి క్రిందకి వెళ్లిన రాజుకి లాంజ్ హోల్లోంచి తెరలు తెరలుగా నవ్వు విన్పించి ఎవరా అని అటు వెళ్లాడు.




కొత్త పిల్ల కిందపడి దొర్లి దొర్లి నవ్వుతోంది; ఒంటి మీంచి పమిట జారిపోతున్నది చూసుకోకుండా. ఎదురుగుండా ముత్తమ్మ చోద్యం చూస్తున్నట్టు నడుమీద చేతులుంచుకు నిలబడివుంది.

"ఇందాకేటే పెద్దమ్మా.. అల్లందరూ నామీద జాలి పడి సచ్చిపోత న్నారు. హబ్బా...హమ్మా నా కడుపు నొస్తంది నవ్వలేక. నేనేవన్నా బతకలేనా.. రెక్కల కట్టం చేసుకోలేనా. అయినా ఆ పంతులు గారేటే పెద్దీ.. గుడ్లగూబలా సూత్తున్నాడు."

"తప్పే గుంటా.. నవ్వమాకు. ఎవరేనా సూత్తే బాగోదు. అమ్మా అబ్బా పోయరా. అట్టా ఇరగబడ కూడదు. లే లెగిసి నీళ్ల డొక్కట్టుకో.." ముత్తమ్మ మందలిస్తోంది.

రాజు నిశ్శబ్దంగా అక్కడినించి తప్పుకున్నాడు.

ఆ పిల్ల వరస అతనికి నచ్చలేదు కానీ, ముఖ్యంగా కాయ కష్టం చేసుకుని బతకలేనా అనడం మాత్రం బాగా నచ్చింది. 'పంతులుగార్ని కనిపెట్టిందంటే తెలివైనదే..'

* * *

"పెద్దీ అందరూ రాజో రాజో అంటారు. ఆ యబ్బాయి రాజులోళ్ల పిల్లోడా.." ఆరాగా అడిగింది సావిత్రి జడేసుకుంటూ.

సాయంత్రం పన్లోంచి వచ్చాక ముత్తమ్మకి నాలుగు బిందెల మంచినీళ్లు తెచ్చి ఇల్లు తుడిచి సాయం చేసింది. ముత్తమ్మ పిల్లలందరూ తలో వూళ్లో వున్నారు. ఇంత కాలానికి గుడిశెలో సావిత్రి తోడుగా తిరుగుతోంటే

**కికూ లిక్విడ్ క్లీనర్**
అత్యుత్తమంగా చెలామణీ అయ్యేవాటికన్న బాగా పనిచేసేందు కోసం తయారు చేయబడినది. మార్కెట్‌లో దొరికే వాటికన్న 1½ రెట్ల వస్తువుల్ని శుభ్రం చేస్తుందిది. ఎక్కువ బాగా పనిచేస్తుంది. ఎక్కువ పొదుపూను. ప్రేరైన. 200 గ్రా. మరియు 500 గ్రా. ప్యాక్‌లలో దొరుకుతుంది.

**కికూ వాషింగ్ డిటర్జంట్ పౌడర్**
అత్యంతగాఢత కలిగిన, ఎంతో లోపలికి చొచ్చుకు పోగల మరుగు విచ్చే యీ డిటర్జంట్ పౌడర్‌తో ఏ రకమైన బట్టలనైనాసరే, ఎంత ఖరీదుగలవాటినైనాసరే ఉతకవచ్చును. దీన్లో ప్రత్యేకమైన ఎడెటివ్ కె (8)+ అనే పదార్థం వుంది. అది ఒక పక్క మంచి డిటర్జంట్ శక్తిని అత్యంత అధికంగా పెంచుతూనే, మరోక పక్కనుంచి మీ బట్టల యొక్క రంగునూ, సహజంగా వుండే ఆ మెత్తదనాన్ని అలాగే కాపాడుతుంది. ఇది 1 కిలో ప్యాకింగులలో దొరుకుతుంది.

అమెరికన్ ఫార్ములేషన్స్‌తో
సాటిగా అత్యుత్తమంగా
వున్నవాటికన్న బాగా పనిచేయడం
కోసం వచ్చాయివి




**కికూ వాషింగ్ మెషిన్ డిటర్జంట్ పౌడర్**
ఈ ఉత్పాదనని మరేయితర విదేశీ వాషింగ్ మెషిన్ డిటర్జంట్ పౌడర్‌తోనైనా సరితూగుతుంది. అత్యంత ప్రభావంగలిగి, పొదుపైన యీ కికూ డిటర్జంట్ పౌడర్‌లో కె (4)+ అనే పదార్థం వుంది. అది నురగని అదుపులో వుంచుతూ, దాంతో మీ వాషింగ్ మిషన్ని ఎక్కువ కాలం పనిచేసేలా చేయగలుగుతుంది. ఇది 1కిలో ప్యాకింగులలో దొరుకుతుంది.

**కికూ ప్రి-వాష్ స్టెయిన్ రిమూవర్**
ప్రతి యింట్లోనూ ఉండితీరాలిది. కికూ స్టెయిన్ రిమూవర్, గ్రీజు, నూనె, బాల్-పాయింటు యింకు, కూరల, మామిడి పళ్ళ, లిప్‌స్టిక్ గర్ది, తాంబూలం మొదలైనవాటి మరకల్ని తీసేస్తుంది. ఉతికేముందు దీనిని వాడటం వలన, డిటర్జంట్ పౌడర్‌లో 20% ఆదాచేయ వచ్చును. ఇది మీ బట్టల్ని కురచ పరచడం, వాటికి, రంగు పోవడం లాంటివి చెయ్యదు. భారత దేశంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టబడినవి. ఇది 100 గ్రా. సీసా ప్యాక్‌లలో దొరుకుతుంది.

పేరెన్నికగన్న అన్ని దుకాణాల్లోనూ దొరుకుతుంది.
మార్కెట్ చేసేవారు: రాంబో కెమికల్ ఇండస్ట్రీస్ ప్ర.లి.
159, సంజయ్ బిల్డింగ్, నం 5-బి మరోల్‌నాకా, అంధేరి (తూర్పు). బొంబాయి-400 059 టెలిఫోన్: 6362137.
ప్రాతినిధ్యం లేని ప్రాంతాలలో డిస్ట్రిబ్యూటర్లు కావాలి.

**పంపిణీదార్లు:**
అహమ్మదాబాద్: పటేల్ అండ్ కం. ఫోన్: 369230, విజయ్ డిస్ట్రిబ్యూటర్స్, ఫోన్: 342831 • అలీగఢ్: ఎస్.కె. ట్రేడర్స్ • బొంబాయి: టిపికాల్ కార్పొరేషన్, ఫోన్: 6493317 • భువనేశ్వర్: త్రిపాఠి ట్రేడర్స్, ఫోన్: 56480 బరోడా: కృతి ఎంటర్‌ప్రైసెస్, ఫోన్: 555860 • బెంగళూర్: ఉన్ టెక్ మార్కెటింగ్ ప్రై. లి., ఫోన్: 562932 • పామ్ గ్రూప్ మార్కెటింగ్ అండ్ సర్వీసెస్ ప్రై. లి. ఫోన్: 562886 • చండీఘర్: హరీందరా ఏజెన్సీస్ • క్యాలికట్: కోస్టర్ కాంబినేషన్స్, ఫోన్: 64313 • క్యాన్నూర్: ఏరోనెట్ ట్రేడ్ లింక్స్ • కోయంబత్తూర్: స్పెక్ట్రమ్ ఇన్‌కార్పొరేటెడ్ • కలకత్తా: పెలికాన్ మార్కెటింగ్ సర్వీసెస్, ఫోన్: 464843 • ఢిల్లీ: మిత్తల్ ట్రేడింగ్ కంపెనీ ఫోన్: 526159 • గోవా: శుక్లా డిస్ట్రిబ్యూటర్స్ • గౌహతి: చంద్రా ఎంటర్‌ప్రైసెస్, ఫోన్: 26493 • జైపూర్: జైన్ ట్రేడర్స్ • కాన్పూర్: దల్సెట్, ఫోన్: 52362 • పూణె: క్లాసిక్ ఎంటర్‌ప్రైసెస్, ఫోన్: 445990 • పింప్రి: శర్మ సేల్స్ కార్పొరేషన్, ఫోన్: 86820 • సౌరాష్ట్ర: రితమ్ డిస్ట్రిబ్యూటర్స్, ఫోన్: 27721 • సికందరాబాద్: డాన్ అసోసియేట్స్ ఫోన్: 8492221 • శివకాశి: సూర్య సేల్స్ కార్పొరేషన్, ఫోన్: 20066 • ఉదయపూర్: ప్రియా డిస్ట్రిబ్యూటర్స్ • కలకత్తా: పుష్పా మార్కెటింగ్, ఫోన్: 298934.

చాలా సంతోషంగా వుంది. ముత్తమ్మ వంటకోసం పొయ్యి రాజేస్తూ చెప్పడం మొదలుపెట్టింది. “రాజు మనోళ్లనే. ఇందంటే ఆళ్ళ సొంతూరు. మన పెద్దయ్య గోరు.. అంటే.. ఈ ఓడియం బిల్డింగు కంట్రాట్టరు గారిదీ అదే వూరు. ఆరు రాజులు. ఈడు ఆయనింటి దగ్గిరే వుంటాడు. అదీకాక ఓ పాలి... ఆ రాజుగోరికి లేకలేక కలిగిన మనవడంటా..నాలుగేల్ల కుర్రాడు... సిన్న సైకిలు తొక్కుకుంటూ తొక్కుకుంటూ పెద్ద రోడ్డు కడ్డం పడినాడంట. పైనించి పెద్ద లోడు లారీ ఒచ్చేసిందంట. సరిగ్గా అది రాజు సూసి గబుక్కున ఆ సంటి బాబుని పక్కకి లాగేసినాడంట. గానీ అప్పుడు లారీ ఈడిని ఈడ్చేసిందట. చాలా దెబ్బలే కాశా డంటలే. అప్పట్నించీ ఈడంటే ఆ అయ్యగోరి కుటుం బవంతా పేనాలెట్టేస్తారు.”

ఇవేం వినలేదు సావిత్రి. రాజు తమ కులం వాడే నన్న మాట ఆ పిల్ల చెవుల్లో అమృతం పోసినట్లయింది.

* * *

“లె లె లే నా రాజా... లేలే నా రాజా.. లేపమంటావా నిద్దర...” దూరాన్నించి సావిత్రి కంఠం.“సిన్మా పాట లెంత బాగా పాడుద్దీ గుంటా.. అచ్చు మెచ్చు ఎల్లా రీశ్వరే..” రాఘవ మెచ్చుకున్నాడు.

సావిత్రి పనిలోకి రావడం మొదలుపెట్టిన రోజు ముహూర్తం ఎట్లాంటిదోకాని మగ కూలీలని అల్లా అల్లా కట్టేసుకుంది. పనిపట్ల శ్రద్ధ తగ్గింది. ఎప్పుడూ జోకు లేస్తూ సావిత్రి చుట్టూ తిరగడమే వాళ్ల ధ్యేయమైంది. ఇన్నాళ్లా జట్టులో ముత్తమ్మ, సుబ్బాయమ్మా, అచ్చమ్మా , సుందరమ్మా లాంటి అమ్మలతో.. అమ్మ మ్మల్తో విసిగిపోయిన వాళ్ల కళ్లకి సావిత్రి సౌష్టవం, చిలిపి తనం పంతులుగారితో సహా అందర్నీ పాదాక్రాంతుల్ని చేసేసుకుంది. ‘ఇదొరకు బిల్డింగు నాలుగు మూలలా తిరిగి పని అజమాయిషీ చేసే పంతులుగారికి ముందే పుట్టింది రిమ్మతెగులు... ఈళ్లకి తోడు ఆ తింగరిది మరీ రెచ్చిపోతావుంది’ రాజు పళ్లు నూరుకున్నాడు. ‘ఈ సంగతి పెద్దయ్యగారికి తెలిస్తే ఇంకేవన్నా వుందా.. ఆ బాపనాయనేమో ఎప్పుడూ అది పన్చేసేచోటే తారట్లా డతాడు.. నేనేవన్నా అంటే మేస్త్రీలు బాదపడతారు. ప్చ్..’

కానీ, సావిత్రి వూహల నిండా రాజే. ఆ పిల్ల కళ్లల్లో కలల నిండా సినిమా హీరోలాగా మంచి గుణాలతో.. అవసరం వచ్చినప్పుడు పరశురాముడిలాగా విజృంభించే సాహసంతో రాజుని ‘ఎండితెర దిగి వచ్చేశాడు నా ఈరో’ అనుకుంటుందా పిల్ల. కానీ, తను పాడే పాటలూ, ఆ ఉషారూ అవ్వన్నీ ఒట్టి వెకిలితనం గానూ, లోకువ బుద్ధి గానూ అనుకుంటున్నాడని తెలియని ఆ పిల్ల అమాయ కంగా రోజుకో సినిమా చూసి ఆ పాటలు పాడీ, యాక్షన్ చేసీ రాజుని ఆకర్షించాలని తాపత్రయపడు తూనేవుంది.

* * *

బిల్డింగ్ వెనకవైపు బోరింగ్ గట్టు దగ్గర ముసలయ్య తను కేవలం అందుకోసమే పుట్టినంత ఏకాగ్రంగా బోరింగ్ కొట్టి ముందున్న పెద్ద సిమెంట్ తొట్టి నింపుతున్నాడు.

“తాతా కొట్రా తొరగా.. ఆడిచ్చా ఆడిచ్చా గానగా” వెనకనించి కడవతో ముసలయ్య నడుంమీద ఒక్కటిచ్చింది సావిత్రి.

“ఓసీ నీ యవ్వా..” చెప్పా చెయ్యకుండా పడిన దెబ్బకి వెన్ను విరగబడి లబోదిబోమన్నాడు ముసలయ్య. నాలుగు బూతులు తిట్టి కసి ఆగక రాళ్లు విసిరాడు. సావిత్రి తప్పించుకుని కిలకిలా నవ్వింది.

“ఏటా ఇరగబాటు పెద్దమడిసైన గుంటకీ.” అచ్చమ్మ ఖాళీ గమేళా కింద పడేసి కోపంగా అరి చింది. అంతట్లోకే మనసు మార్చుకున్నదానిలాగా రొంటి నించి పొగాకు కాడ బయటికి లాగి చిన్నసైజు చుట్ట తయారుచేసుకునే ప్రయత్నంలో పడింది. యాదయ్య సిమెంట్ బస్తా విప్పుతున్నాడు. మాలు (సిమెంటు+ ఇసుకా) కలిపే లోగా నాలుగు గుక్కలు పీల్చచ్చు. ‘ఈ కాత్త టైమూ ఆ ఎకిలి దానికెందుకు కర్సు పెట్టాలా..’



బంగరు బొమ్మలు తీర్చిన కొలువు ఫొటో: వి.మోహన్, విజయవాడ

సావిత్రి ముసలాడిని కవ్విస్తూ ఎగురుతోంది. “ముసలాడా....గానగా..”

“ఏరా! యాదయ్యా— ఏటే సిమెంటు బత్తా ఇప్పటం కుదర్లేదా... ఆతల మేత్రిర్లునిలబడిపోయారు పనాడక...బేగి,కలుపుమాలు...” దూరంగా వరం డాలో నిలబడి అరుస్తోంది ముత్తమ్మ. అంతే అడ్డ పొగ బయటికి లాగింది అచ్చమ్మ.

“ఓలప్పా... ఓపాలి రా...ఈ గుంట సూడూ దీని తందనాలు ఇంటన్నావా...”

అచ్చమ్మ అరుపులకి చకాచకా వచ్చింది ముత్తమ్మ.

“ఏటే... తింగరి నంజా... ఏటి చేత్తన్నావ్... వూల్లో అందరి నోట్లో నానాతనే వుంటావు...” “అదేంటే అప్పా... అది బూతు పాటలు లంకించు కుంటే తప్పనేదు గానీ ఏటి నేను అంటే తప్పొచ్చిందా!”

“ఏటే ఒదినీ...రేసుకుక్కల్లాగా జగడమాడు కొంటున్నారు. ఏం స్ట్రైనా బాబూ మీయి. గంటసా లోడికి కూడా లేదీ స్టైను” యాదయ్య చిరాకుపడుతూ కొలిచి పెట్టుకున్న ఇసుక గుట్ట మీదికి సిమెంటు బస్తా ఒంపి పారతో తిరగ కలిపి గడ్డలు కట్టిన సిమెంట్ రాళ్ళు ఏరసాగాడు.

అచ్చమ్మా...ముత్తమ్మా మూడు తరాల నుంచీ ముప్పయ్ మూడు తరాల దాకా పెద్దల్ని ఎవరెలాంటి వాళ్ళో...వాళ్ళ చరిత్రలేంటో ఒకళ్ళ నొకళ్ళు దెప్పు కుంటూ హోరాహోరి బూతుల వర్షం కురిపిస్తూ దెబ్బలాడేసుకుంటున్నారు.

“ఏవమ్మోయ్...మాలట్టికెళ్ళేది లేదా...అరిగో పంతులుగారు” యాదయ్య రహస్యంగా హెచ్చరించ బోయాడు గానీ వాళ్ళ కంఠాల ముందు వాడి మాటలు వినిపించనీయలేదు.

“భాగయ్యా...ఒరేయ్ భాగయ్యా ఏంట్రా ఇదీ... నీ జట్టోళ్ళు జగడాలాడుకోడానికి అనువుగా వుందని వచ్చారా నా వర్కు మీదకీ... తేల్చెయ్... లేదా నీ జట్టు తో సహా నా సైట్ ఖాళీ చేసి పో..ఆరుగురు మేస్త్రీలూ నిలబడిపోయారు. మాలు కలిపే దిక్కు లేదు. కలిపింది పట్టుకెళ్ళే నాధుడూ లేదు...”

పంతులుగారి ఉగ్రరూపం చూసి ఇద్దరూ జంకారు. గబగబా మాలు గమేళాల్లో నింపుకుని వెళ్ళబోయారు కానీ పంతులుగారు గుమ్మానికి అడ్డంగా నిలబడి ఆపేశాడు. “అక్కర్లేదు...ఆ మాలు గుట్టలో తగలే యండి...మీరివాళ ఇది తేలందే పిసమెత్తు పని కూడా

ముట్టుకోఖర్లేదు. రేయ్ పిలవండ్రా ఆ భాగయ్య గాడివి..."

"బాగయ్యాండీ పంతులుగోరూ! ఆదులేడండి టీ కెళ్ళాడు"... సావిత్రి కడవ వడుం మీద ఆన్చుకుని వయ్యారంగా పరికిణీ కుచ్చెళ్ళు పైకి పట్టుకుని కాళ్ళకున్న వెండి పట్టాల మువ్వలు మోగించుకుంటూ వచ్చింది. అంతే. పంతులుగారి మూడో కన్ను మూసుకు పోయింది.

"ఏమే...నిలబడి పోయారూ వెళ్ళండి..."

ఝుం ఝూ మారుతం చల్లబడిపోయింది. మొదటి అంతస్తులోంచి అంతామాసి తల పంకించాదు రాజా.

*   **   **   *

ఆ రోజు మధ్యాహ్నం వరకూ పని సాగింది అంతే. ఇసక లారీలు రాలేదు. పన్నెండున్నరకి పని కట్టేసి కూలీలు భోజనాల ముందు కూర్చున్నారు. అప్పుడు తెచ్చాడు వార్త ఇసక షావుకారు"ఏదో ట్రబులిచ్చి లారీలు ఆగిపోయాయిట. రాత్రిదాకా ఇసక రాదుట."ఇంక ఏ సినిమాకెళ్ళాలా అని పున్నిళ్ళూరిపోసాగారు మేస్త్రీలు, కూలీలూను.

పెదకాపు భార్యతోగానీ సినిమా చూడదు. అదీ సెకండ్ షోకే. మంచిగా ముస్తాబయి స్కూటరు మీద భార్యని తీసుకుని రిజర్వుడు క్లాసుకి తప్ప వెళ్ళదు. రాత్రి పూట థియేటర్లో అతన్ని చూసినవాళ్ళు పొద్దున్నే నిక్కరూ, బనీనూ చేతిలో తాపీ...చూస్తే గుర్తుపట్ట లేరు.


ముత్తమ్మకి కడుపు నెప్పి వచ్చిందని సావిత్రి ఇంటికి తీసుకెళ్ళింది.

"పెద్దయ్యగారు కబురెట్టారు వస్తార్ట...పెద కాపూ...భోంచేసి తొరగా వచ్చెయ్‌రోయ్..." హెచ్చరించాదు రాజా.

మెల్లగా ఆకాశంలో యెండ తీక్షణత తగ్గి... సంధ్య చిక్కని రంగులు పులుముతోంది. అలంకరణలు దిద్దుకుంటున్న అందాల రాజకుమారిలాగా వుంది స్టేడియం బిల్డింగు. వెనకవైపు బిల్డింగుకి ఆ చివరా, ఈ చివరా గోడలో బిగించబడిన రాళ్ళు వింత కాంతులు చిందుతున్నాయ్.

బోరింగ్ గట్టు దగ్గిర పచ్చికలో పై తువ్వాళ్ళు పరుచుకు కూర్చుని లోకాభి రామాయణం చెప్పుకుంటున్నారు రాజా, పెద కాపూ. బిల్డింగ్ చుట్టూతా అక్కడక్కడా పోగుపడిన ఇటిక ముక్కలూ... ఎండిపోయి బిగిసిపోయిన మాల్ చెక్కలూ తవ్వేసి తట్టతో దూరానికి మోస్తున్నాడు శేషయ్య.

రోజూ క్రమం తప్పకుండా...పడమట పొద్దువాటారే వేళకి ఎక్కడి నుంచి వస్తుందో తెలీదు చిలకల గుంపు పచ్చని మేఘం లాగా ఒచ్చి బోరింగు దగ్గర లోనే పచ్చగా విస్తరించుకుని వుండే బాదం చెట్టు కొమ్మల మీద వాలతాయి. చిక్ చిక్ మంటూ ఎర్రని ముక్కులు కొమ్మలకేసి రాసుకుంటూ మహ సందడి చేయడం సాగిస్తాయి. ఉన్నట్టుండి ఒక్కొక్క చిలుకా రివ్వుమంటూ ఎగిరి గాలిలో గరికీలు కొట్టి మళ్ళా చెట్టు మీదకి చేరుకుంటున్నప్పుడు కన్పించడం తప్ప అవి




మళ్ళా ఎక్కడ వాలాయో మానవ మాత్రుడికి తెలియదు, మహా కవులకి తప్ప.

"అబ్బబ్బా... ఎంత గొడవెడతన్నాయో సూడు... మాట తోచనీకండా..." పెదకాపు ఓ రాయి తీసి విసరబోయాడు. "ఒద్దురా పెదకాపూ... కొట్టకు సిలకల్ని కొట్టుకుంటా వ్రేటా పశువులాగా"

చేతిలో రాయి ఒట్టినే పడేయడం ఎందుకనుకున్నాడేమో ఆ రాయి సూటిగా వెళ్ళి శేషయ్య తట్టకి తగిలి వెనక్కి తిరిగి చూశాడు.

"నేనే ఇసిరాను" నవ్వుతూ అన్నాడు పెదకాపు.

"ఏయ్యా? సేతులు దురదెత్తేయా??" దగ్గరకి వస్తూ అడిగాడు.

"రారా శేష తాతా కాసేపు కూసుందారి రా..."

"ఇదిగో ఓ రెండు తట్టలుంటది ...మోసేసొత్తా ... పెద్దయ్యగారొత్తే బాగుండదు!"

"పర్లేదురా...అయ్యగారేవన్నా అంటే రాజు సెప్తాడులే. రారా సుట్ట కాల్సుకుందువుగాని."

బలవంతంగా కూర్చోబెట్టి చుట్ట అందించి అగ్గిపెట్టె ఇచ్చాడు.

"ఎక్కడ కొన్నావురా సుట్ట... మంచి కమ్మగా వుంది... శనగ పప్పులా వుందిరా మనవడా..." తన్మయంగా పొగ పీల్చి ఒదులుతూ హఠాత్తుగా రాజావైపు తిరిగాదు శేషయ్య.

"ఈ ఏడన్నా లగ్గం జేసుకోరా... అవునొరే రాజా సావిత్రిని సేసుకోకూడదూ..."

"సాల్లే సంబడం... ఆ ఎకిల్ది తప్ప దొరకలేదేటి-" రాజు మొహం కోపంతో ఎర్రబడింది.

" ఏదో కొత్త ఆకతాయితనం వుంది గానీ, ఎకిలితనం ఏంట్రా రాజా! ఆ పిల్ల గునం వజ్జరవే...లగ్గమైతే ఆ పిలిపితనవూ వుండదు...మగాడికి పోకిరీ బుద్ది జీవితాంతం వుంటది గానీ ఆడదాయిలు సిటికలో మారిపోతారు!"

"ఇది మారే రకంది కాదులే. గునం తక్కువ! బుద్దీ తక్కువే" హేళన ధ్వనించింది.

"ఏం సూసావ్‌రా దాని తక్కువ బుద్ధి? అది నీతోగానీ తిరిగిందా?" ఛర్రుమన్నట్టుగా వుంది శేషయ్య గొంతు.

"ఏవో సిన్మా పాటలు పాడ్తాది... ఆళ్ళమ్మ బాగా గారం పెట్టింది గాబోలు అందుకని కొత్త పరాసికంగా మాటలాడతది. అయితే మాత్రం ఆ పిల్ల కేట్రా... ఎవ్వరేనా కళ్ళకద్దుకు చేసుకుంటారు."

"పోన్లేరా తాతా... ఆ వూసాదిలెయ్ ఆడికి ఇట్టం లేదన్నాడుగా ఒదిలేయ్"... సంభాషణ శ్రుతి మించుతోందని గ్రహించి మధ్యలో కల్పించుకుని సర్దేశాడు పెదకాపు.

"స్రాడా మరి... ఆడి మాట్లకి బాద కలిగింది. ఎవరి గురించైనా పూరాగా తెలీకండా మాట్టాడచ్చా... ఆ మద్దెన మన యాదయ్యకి జొరం సంది పేలాపన దాకా ఒచ్చేసింది. ఆడికి సిలిత్తే పలికే దిక్కు లేదు. ఒంటరి పచ్చి. ఈ పిల్ల ఎంత సేవ జేసిందో తెల్సా... ఏటో...ఎకిలితనం అంటే చెప్పా... ఆ మాత్రం పరాసికాలు ఆడుకోపోతే... అట్టా ఆయిగా గుండెల నిండా నవ్వుకోపోతే ఇంతింత బండరాళ్ళు బుజానికెత్తుకోగలవా?... ఇన్నేసి బిల్డింగులు కట్టగలవా? పైకి ఎంత పచ్చి మాటలు మాట్టాడుకొన్నాగానీ మన మనసులు తేటగా కల్మశం లేకుండా వుంటాయి కాబట్టే మనం కట్టే ఇళ్ళల్లో పది మందీ పచ్చగా కాపరాలు సేసుకుంటున్నారు. ఈ డబ్బున్నోల్లు ఇళ్ళల్లో ఏసుకునే సిన్మాల్లోనూ... పదుంకునే ఇస్కూలు కుర్రాళ్ళ దగ్గర్నించీ ముసిలాళ్ళ వరకూ సదివే సెతీ పుత్తకంలోనూ వుండే బూతుముందు మద్ది చాలా గొప్పదేలే..." ఆవేశంగా అనేసి ఆ కాస్తకే రొప్పసాగాదు శేషయ్య.

అలా అంటాడని ఏమాత్రం వూహించని వాళ్ళిద్దరూ నిశ్చేష్టులయ్యారు.

అక్కడ కూర్చోటానికింక మనస్కరించనట్టు తట్ట పుచ్చుకు లేచి వెళ్ళబోతూ ఆగాడు శేషయ్య... అతని చూపుడు వేలు బాదం చెట్టుకేసి తిరిగింది... "స్రాడా! ఆ సెట్టూ దానిమీద సిలకలూను! అవి ఎంత గొడవ చేస్తే మాత్రం సిలకని అసయ్యించుకుంటే...ఆదు మడిసే కాదు మరి."

*   **   *

"వర్నిగా... సావిత్రి రాలేదా..." యదాలాపంగా అడుగుతున్నట్టు నటించాదు పంతులుగారు. "కాసేపాగి ఒత్తారేమోనండి సాయిత్రక్కా...ముత్తవ్వామా... మరేమోనండీ సాయిత్రీ ఆళ్ళ అన్నగారంట వచ్చాదు. పొద్దున పనికి వత్తాంటే మాకు దార్లో ఎదురొచ్చాడు."

"అన్నగారా...తీసుకుకపోతనన్నాడేంట్రా కొంప దీసి... సావిత్రి వెళ్ళిపోతానవిగానీ చెప్పిందా..." బిక్క మొహం పెట్టాడు పంతులుగారు. ఆయన సావిత్రి కోసం కొన్న ఎర్ర రిబ్బన్ల పాకెట్ జేబులో వుందో, లేదో తడుముకుని దీర్ఘంగా నిట్టూర్చాడు.

"యేండోయ్! అయ్యగారూ... ఈ మాలు మోసి అక్కడా మాటలునేకాయలేను" సుబ్బాయమ్మ సుడి

గాలిలా వస్తూనే చేతులోంచి ఖాళీ గమేళాని విష్ణు చక్రంలా విసిరికొట్టింది.

" హబ్బా...సుబ్మాయమ్మా... అసలు విషయం చెప్పి ఏడవ్వే"... ముద్దుగా తిట్టారు.

"ఏటాండీ... ఈ గుట్టమాల్లో ఓ బత్తాదు సిమెంటేసి తిరక్కలిపి తెమ్మంటున్నారు."

"ఆ.. బస్తాదు సిమెంటా...ఎవరి బాబుగారి సొమ్ము తెచ్చి గుమ్మరించమంటారు... ఎవరే అన్నది."

"ఇంకెవరూ... ఆ సూపర్రేజరు బాబు... గోడ కేసే సూత్తా నిలబడి పోయాడు..."


"చూడనీవే...మనకేంటి... డిపార్టుమెంటు వాళ్ళు అల్లాగే చూస్తారు. అంటారు. అవన్నీ ఎక్కడ పట్టించుకుంటాం గానీ... ఓ పని చేద్దాం వుండు. ఒరే నర్సిగా...—ఇందాక సిమెంటు రాళ్ళు పోగుపెట్టావు చూడు. వాటి నెత్తిమీద పారతో వాలుగిచ్చి ఆ సిమెంట్ ఇందులో కలుపు తెల్సిందా... సుబ్బాయమ్మా వెళ్ళి రాజుని పిల్చి గోడౌన్లో బస్తాలెన్ని వున్నాయో చూసి వుంటే బయటకి తెచ్చి పడేయమను. సాయంత్రం కొత్త స్టాకు తేవాలి."

రాజు గోడౌన్ వైపు వెడుతోంటే సావిత్రి ఎదురొచ్చింది. ముఖం తిప్పుకుని వెళ్ళి పోబోతోంటే పిల్చింది "రాజా...ఒక్కమాట..."

"ఏంటే... నాకు పనుంది..."

"ఏమా... ఓ ఇసయం చెప్దామని ఆపాను. మొన్న సాయంత్రం గోడవున తలుపు తెర్సింది. సంతులు గారితో సెప్పాను. నువ్వున్నావేమోని సూడమన్నారు. లోనికెళ్ళి నీ పేరు పెట్టే పిలుస్తావుంటే పాము బుసబుసలు ఇన్పించాయ్. సరిగ్గా నీ పేరు పిల్చినప్పుడే బుస గొడుతున్న సప్పుడయ్యేది. సీకట్నే కాళ్ళ కింద సుట్టేయు లేదు గదా... జాగ్రత్తగా వుంటావని సెప్పా" యెంత ఒద్దనుకున్నా ఆ పిల్ల కంఠంలో తన పట్ల ధ్వనిస్తోన్న ప్రేమకి రాజు మనసు వెన్నలా కరిగిపోయింది. పైకి తెచ్చిపెట్టుకున్న గంభీరతతో అన్నాడు.

"నాకు పాములంటే ఏం భయం లేదు. నా సంగతి నే సూసుకుంటాలే వెళ్ళు!" తాళం తీసి లోపలికి వెళ్ళాడు. దాదాపు ఒకేసారి వెయ్యి బస్తాలు పట్టే చోటుంది దాంట్లో. రేకుల షెడ్ రూఫ్ చాలా ఎత్తులో వుండి పైన పగుల్చిచ్చిన రేకుల సందుల్లోంచి వెలుగు రేఖలు ఒకటి రెండు తప్ప చీకటి గుయ్యారం... కుడి వైపు జీబురుగా పెరిగిన పొదలూ... లైట్ స్విచ్ నొక్కాడు. కరెంటు లేదులా వుంది. వెలగలేదు. బిల్డింగు వర్కు దాదాపుగా పూర్తవటంతో ముందు భాగంలో ఖాళీ గోనె సంచులూ వగైరాలు అడ్డదిడ్డంగా పడున్నాయ్. రెండు నిమిషాలు ఆ చీకటికి కళ్ళు అలవాటుపడ్డాక ముందుకెళ్ళాడు. ఒక మూలగా నాలుగు నిండు బస్తాలు ఆనాయి. కాలిమీద బరువు మోపుకుంటూ ఒక బస్తా లాగబోయాడు. అంతే... ఆ కాలి మీద పడింది కాటు. మెరుపులా పడగ దించుకుని పారిపోయింది గోధుమ త్రాచు. రాజు పిచ్చికేక ఆ నిశ్శబ్దంలో ప్రతిధ్వనిస్తూ బిల్డింగ్ వైపు వెడుతోన్న సావిత్రి చెవుల్లో మారు మోగింది. గబ గబా




రాజుని చిన్నపిల్లాడిలా పొదివి పట్టుకుని గుమ్మం దాకా లాక్కొచ్చి చూసింది. సరిగ్గా మోకాలి దిగువన కోర దిగినచోట రక్తపు బొట్టు నిలబడి వుంది. తట్ట ఎత్తుకోటానికి భుజం మీద వేస్కొడుతోన్న పాత గుడ్డ పర్రున చింపి కాటుకి పైనా, క్రిందా బాగా లాగి కట్టు కట్టింది విషం వ్యాపించకుండా.

అక్కడా, ఇక్కడా వెతికి...సిమెంటు బస్తాలు విప్ప డానికి వుపయోగించే పదునైన కత్తితో చర్మం చీరి రక్తం పిండేసింది. వాళ్ళ వూళ్ళో ఒకతనికి పాము కరిస్తే డాక్టరు చేసిన ప్రథమ చికిత్స బాగా గుర్తుంది సావిత్రికి.

రాజుకి మెల్లగా స్పృహ పోతోంది. తన బరువంతా భుజాల మీద మోపుకుంటూ తనని బయటకి లాక్కు వెడుతోన్న సావిత్రి దేవతలా కన్పించసాగింది. ఆ తర్వాత ఏమైందో అతనికి తెలియదు.

రెండు రోజులపాటు మృత్యువుతో హోరాహోరీ దెబ్బలాడి రాజుని రక్షించుకుంది సావిత్రి. పాము కాటు పడగానే జరిగిన ప్రథమ చికిత్స రాజు ప్రాణాలు కాపాడిందన్నారు డాక్టర్లు. రాజుకి బాగా స్పృహ వచ్చాక, సావిత్రి కన్పించలేదు. తనని చూడడానికని శేషయ్య వచ్చినప్పుడు సిగ్గుతో చితికి పోయినట్టయ్యాడు. సావిత్రిని ఎన్ని మాటలన్నాడు తను.! ఇప్పుడు ఎవరిని అడగాలీ ఆ పిల్ల గురించి. ఆవేదన చెందసాగాడు. చివరికి అతని మనసు గ్రహించినట్టు సంతులుగారే అన్నారు.

"రాజా! సావిత్రి వాళ్ళన్న దానికి సంబంధం కుదిర్చాను సంపేయమని ముత్తమ్మని తిట్టిపోశాట్ట. అది నా దగ్గిరకొచ్చి ఏం చెయ్యమంటారని గొడవ చేసింది. వాళ్ళన్నకి నచ్చచెప్పి వాడి చేతిలో నాలుగొందలు పెట్టి సంపించేశాను... అది మా పిల్లే అనుకుని శుభమైన సంబంధం చూసి ముడి పెడతాం లేరా! అంతగా కాకపోతే అప్పుడు నువ్వే చేద్దువుగానిలే అని చెప్పి సంపించేశాను..." తల దించుకుని వింటోన్న రాజు "ఏనంటావ్ మరి" అన్న ప్రశ్నకి తలెత్తి ఆయున వేపు ప్రాణ దాతని లాగా చూశాడు. భక్తిగా ఆ చేతులు కళ్ళ కద్దుకున్నాడు.

అనుకోకుండా రాజు ఈ చర్యకి సంతులుగారి కళ్ళల్లో కూడా నీళ్ళు తిరిగినాయ్. సంబాళించుకుంటూ అన్నారు.

"రాజా మన స్టేడియం ఓపెనింగు ముహూర్తానికే దివ్యంగా పెళ్ళి ముహూర్తం కూడా వుందిరా. కాని చ్చేద్దాం మరి..."

*        **        **        *

తూర్పు దిక్కు క్రమంగా ఎర్రబడుతూ వుంది. ఉదయిస్తోన్న ఆ ఎర్రని బింబంలోకి వెడుతూన్నట్టుగా కూలీలు నడిచి ముందుకు వెడుతోంటే ఆకృతి దాల్చిన శ్రీశ్రీ గేయంలాగా వుంది ఆ దృశ్యం....

రాజు వెనకాలే సిగ్గుల పెళ్ళి కూతురై అతని అడుగుల్లో నడుస్తూ వెడుతోన్న సావిత్రిని చూపెడుతూ "ఇది అభిసారిక అనుకున్నాను గానీ, కాదురోయ్."

సంతులుగారి మాటలు అర్థం కాక తల గోక్కున్నాడు నర్సిగాడు. "అంటే ఏటి బాబయ్యా! నాకరదమయ్యేలాగా సెప్పండి..."

"అంటే... తను ఇష్టపడినవాడిని తన దారికి తెచ్చుకుని వలచి, వలపించుకునేది అని అర్థం".

"అలాగాండి... నాకు మాత్తరం ఇప్పుడు సాయిత్రి అచ్చంగా సిలకలు వాలిన సెట్టు లాగా కళకళ్ళాడతా కన్పిస్తాందండి..."

"ఆరి వెధవా...నువ్వూ కవిత్వం చెప్తున్నావే..." మనసారా నవ్వారు సంతులుగారు.

